తెలుగు / TELUGU

పేపరు I / Paper I

(సాహిత్యం) / (LITERATURE)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు *Time Allowed : **Three** Hours*	గరిష్ఠ మార్కులు : **250** *Maximum Marks : **250***

ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ **మూడింటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

Question Paper Specific Instructions

Please read each of the following instructions carefully before attempting questions :

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

The number of marks carried by a question / part is indicated against it.

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION A

Q1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. సమాధానం 150 పదాలకు మించరాదు : ***10×5=50***

(a) ద్రావిడ భాషల్లో తెలుగు స్థానాన్ని, ప్రాచీనతను వివరించండి. *10*

(b) ప్రాచీన, ఆధునిక తెలుగు భాషల్లో కనిపించే ధ్వని భేదాలను పేర్కొనండి. *10*

(c) శాస్త్ర సాంకేతిక రంగాలలో తెలుగు ఉపయోగాన్ని విశ్లేషించండి. *10*

(d) తెలుగు భాషపై ఇతర భాషల ప్రభావం – తీరుతెన్నులను విశదీకరించండి. *10*

(e) భాష ఆధునికీకరణలో భాషోద్యమాల పాత్రను వివరించండి. *10*

Q2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) తెలుగు భాషా పదాల కల్పనలో పత్రికల కృషిని సోదాహరణంగా వివరించండి. *20*

(b) భాష ప్రామాణీకరణలో సమస్యలు – పరిష్కారాలు చర్చించండి. *20*

(c) తెలుగులో సామాజిక మాండలికాలు – భాషాభివృద్ధిని గురించి చర్చించండి. *10*

Q3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) తెలుగు వాక్యంలోని రకాలు – వాటి నిర్మాణ రీతులను వివరించండి. *20*

(b) అనువాదాల్లో తలెత్తే సామాజిక సాంస్కృతిక సమస్యలను – వాటిని అధిగమించవలసిన తీరును వివరించండి. *20*

(c) ప్రత్యక్ష పరోక్ష సంవాద విధానాన్ని వివరించండి. *10*

Q4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) వ్యావహారిక భాషోద్యమం వల్ల తెలుగు భాషకు జరిగిన మేలు కీళ్ళను చర్చించండి. *20*

(b) ఆంధ్రం, తెలుగు, తెనుగు పదాల వ్యుత్పత్తి, వికాసాలను పేర్కొనండి. *20*

(c) మూలద్రావిడ భాషనుంచి ఆధునిక భాష వరకు తెలుగుపదనిర్మాణంలో జరిగిన పరిణామాన్ని వివరించండి. *10*

Optional Province · optionalprovince.com

SECTION B

Q5. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. సమాధానం 150 పదాలకు మించరాదు : *10×5=50*

(a) తెలుగులో మహాభారత రచనా నేపథ్యాన్ని వివరించండి. *10*

(b) మార్గ దేశి కవితా భేదాలను విశ్లేషించండి. *10*

(c) తెలుగు సాహిత్యంలో తిక్కన మార్గం – విశ్లేషించండి. *10*

(d) పాల్కురికి సోమన రచనల విశిష్టతను తెలపండి. *10*

(e) తాళ్ళపాక అన్నమయ్య భక్తి తత్త్వాన్ని వివరించండి. *10*

Q6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) ప్రబంధ సాహిత్యం విశిష్టతను పేర్కొనండి. *20*

(b) శతక ప్రక్రియా లక్షణాలను, శతక కవితావికాసాన్ని సోదాహరణంగా తెల్పండి. *20*

(c) చేమకూర వేంకటకవి రచనా వైశిష్ట్యాన్ని పేర్కొనండి. *10*

Q7. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) తెలుగులో వచ్చిన కవితా ఉద్యమాలు, అవి సాధించిన ఫలితాలను విశదీకరించండి. *20*

(b) తెలుగు కథానికి శిల్ప పరిణామాన్ని తెలపండి. *20*

(c) అభ్యుదయ కవిత్వ ప్రస్థానాన్ని విశదీకరించండి. *10*

Q8. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) దళిత, స్త్రీవాద దృక్పథాల ద్వారా వచ్చిన సామాజిక మార్పులను విశ్లేషించండి. *20*

(b) జానపద కళలకు ఆదరణ కొరవడడానికి కారణాలను వివరించండి. *20*

(c) పోతన కవితాతత్వాన్ని విశదీకరించండి. *10*

Optional Province · optionalprovince.com